# రాశి ఫలాలు

23.2.2025 నుంచి 1.3.2025 వరకు


**గుడి ఉమా మహేశ్వరశర్మ సిద్ధాంతి**
ఎం.ఎస్సీ., నిర్మల్ పంచాంగకర్త
నల్లకుంట, హైదరాబాద్. సెల్: 9885096295
ఈ మెయిల్ : nirmalsiddhanthi@yahoo.co.in




**మేషం**

ప్రారంభించిన కార్యాలు సకాలంలో పూర్తవుతాయి. పెట్టుబడుల కోసం చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్థిర, చరాస్తుల మూలంగా ఆదాయం కలుగుతుంది. వ్యాపార భాగస్వాములతో అవగాహన ఉంటుంది. రోజువారీ కార్యకలాపాలు నిరాటంకంగా సాగుతాయి. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు ఉన్నాయి. ఆరోగ్యంగా ఉంటారు. సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన శుభప్రదం.

**వృషభం**

స్నేహితుల సహకారం లభిస్తుంది. శుభకార్య ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. సంగీత, సాహిత్య కళాకారులకు అవకాశాలు వస్తాయి. ఆదాయం పెరుగుతుంది. కొత్త వ్యక్తులతో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా ఉండాలి. ఆదాయ మార్గాలపై మనసు నిలపడం అవసరం. ఉద్యోగులకు మంచి సమయం. అధికారులతో స్నేహంగా ఉంటారు. కుటుంబసభ్యుల సలహాలు పాటించండి. గణపతి ఆలయాన్ని సందర్శించండి.

**మిథునం**

విద్యార్థులకు అనుకూల వారం. ఉద్యోగులకు సంతృప్తికరంగా ఉంటుంది. అధికారుల ఆదరణ లభిస్తుంది. నిర్మాణాది కార్యక్రమాలలో పురోగతి ఉంటుంది. సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరవుతారు. తలపెట్టిన పనులు అనుకున్న సమయంలో పూర్తవుతాయి. ఖర్చుల నియంత్రణ అవసరం. వృత్తి, వ్యాపారాలలో అందరి సహకారం లభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన సొమ్ము చేతికి అందుతుంది. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం**

ప్రారంభించిన పనులు అందరి సహకారంతో ముందుకు సాగుతాయి. ఆరోగ్యంగా ఉంటారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఓపికగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. విద్యార్థులకు అనుకూలమైన వారం. బంధుమిత్రుల సహకారంతో కొన్ని కార్యాలు సిద్ధిస్తాయి. కొత్త దుస్తులు, ఇంటికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. భూ లావాదేవీలు అనుకూలిస్తాయి. ఉత్సాహంతో పనులు చేస్తారు. నరసింహస్వామి ఆరాధన మేలుచేస్తుంది.

**సింహం**

పిల్లల చదువు, శుభకార్య ప్రయత్నాలు కలిసివస్తాయి. శుభకార్యాలకు హాజరవుతారు. మంచి సంస్థలలో ఉద్యోగంలో చేరే అవకాశం ఉంది. విదేశీ ప్రయాణాలు అనుకూలిస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. గుర్తింపు లభిస్తుంది. ఆదాయం స్థిరంగా ఉంటుంది. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. వ్యాపార విస్తరణపై మనసు నిలుపుతారు. కష్టానికి తగిన ప్రతిఫలం పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశం. సూర్యారాధన శుభప్రదం.

**కన్య**

వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా కొనసాగుతాయి. న్యాయపరమైన సమస్యలు పరిష్కారం అవుతాయి. ఇరుగుపొరుగు వారితో చిన్నపాటి మనస్పర్థలు రావచ్చు. బంధుమిత్రుల రాకతో ఖర్చులు పెరుగుతాయి. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యంపై దృష్టి సారించడం అవసరం. భూములు, వాహనాల కొనుగోలులో జాగ్రత్త వహించాలి. దూర ప్రయాణాలు కొంతవరకు అనుకూలిస్తాయి. కళాకారులకు ఆదాయం పెరుగుతుంది. వారాంతంలో శుభవార్త వింటారు. రామాలయాన్ని సందర్శించండి.

**తుల**

ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. శుభకార్యాలు చేస్తారు. అందరి సహకారం లభిస్తుంది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు, శుభకార్యాలకు హాజరవుతారు. నలుగురిలో గుర్తింపు పొందుతారు. స్నేహితుల రాకతో ఖర్చులు పెరగవచ్చు. ఆరోగ్యంపై దృష్టి సారించడం అవసరం. దూరప్రయాణాలు వాయిదా పడతాయి. ఉద్యోగులకు పదోన్నతి అవకాశం. వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించండి.

**వృశ్చికం**

ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆదాయం క్రమేణా పెరుగుతుంది. ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి. వ్యాపార ఒప్పందాలు ఫలిస్తాయి. భాగస్వాములతో చర్చించి, అనుకూల నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థులు శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు. ఉద్యోగులకు పనిభారం పెరగవచ్చు. పై అధికారులతో స్నేహంగా ఉండటం అవసరం. ఆంజనేయస్వామి ఆరాధన మేలుచేస్తుంది.

**ధనుస్సు**

ప్రయాణాలు కలిసివస్తాయి. సంగీత, సాహిత్య కళాకారులు ఆదరణ పొందుతారు. ఆరోగ్యంగా ఉంటూ, ఉత్సాహంగా పనులు చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. వ్యాపారులకు భాగస్వాములతో సత్సంబంధాలు నెలకొంటాయి. మంచి నిర్ణయాలు తీసుకుంటారు. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. లక్ష్మీదేవి ఆలయాన్ని సందర్శించండి.

**మకరం**

శుభకార్యాలు చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఖర్చులు పెరగవచ్చు. తలపెట్టిన పనులు పూర్తవుతాయి. కళాకారులకు గుర్తింపు లభిస్తుంది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరవుతారు. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. పెద్దల సలహా పాటిస్తారు. బంధుమిత్రులతో పనులు నెరవేరుతాయి. ఇంటికి కావలసిన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు మంచికాలం. శివారాధన శుభప్రదం.

**కుంభం**

ఆరోగ్యంగా ఉంటారు. ఉల్లాసంగా పనులు చేస్తారు. ఉద్యోగులకు తోటివారి సహకారం లభిస్తుంది. అధికారులతో స్నేహంగా ఉండటానికి ప్రయత్నిస్తారు. బంధుమిత్రుల రాకతో ఇల్లు సందడిగా ఉంటుంది. వ్యాపారులకు అనుకూల సమయం. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు కొనసాగుతాయి. రావలసిన డబ్బు కొంత ఆలస్యంగా చేతికి అందుతుంది. సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించండి.

**మీనం**

రోజువారీ వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. పనులు సకాలంలో పూర్తవుతాయి. కొత్త ఉద్యోగంలో చేరే అవకాశం ఉంది. ఆదాయం పెరుగుతుంది. శుభకార్య ప్రయత్నాలలో పెద్దల సహకారం లభిస్తుంది. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. పాత మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశం. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. కోర్టు కేసులలో అనుకూల ఫలితాలు ఉంటాయి. సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన మేలుచేస్తుంది.